నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
# జగిత్యాల
గురువారం 23 నవంబర్ 2023 THURSDAY, NOVEMBER 23, 2023 | JAGTIAL | పేజీలు PAGES : 12

- మూడు గంటలు కావాలా..? 24 గంటల విద్యుత్ కావాలా..?
- మీరే నిర్ణయం తీసుకోండి
- లోన్లు కట్టకపోతే దర్వాజలు పీక్కపోయిన చరిత్ర వాళ్లది
- కానీ రైతులకే డబ్బులు ఇస్తున్న గొప్పతనం బీఆర్ఎస్‌ది
- ఓటు మీ తలరాతను మారుస్తది.. ఆలోచించి వేయండి
- ధర్మపురి, బుగ్గారం మండలాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర

..వివరాలు 12లో

## కాంగ్రెస్ వస్తే కరెంట్ కాటకలుస్తది



ధర్మపురి: రాయపట్నంలో ప్రజా ఆశీర్వాద యాత్రలో ధర్మపురి అభ్యర్థి, మంత్రి ఈశ్వర్

# మీటర్లు పెట్టే కాంగ్రెస్ మాకెందుకు?



..మధ్యపేజీలో



- ఒకలు మీటర్లు పెట్టుమంటరు • వాళ్ల రాష్ట్రాల్లో ఒప్పందం చేసుకుంటరు
- ఇక్కడేమో పూటకో మాటతో పరేషాన్ చేస్తున్రు
- ఇన్ని రోజులు కేసీఆర్ చెప్తే ఏమో అనుకున్నం
- ఇప్పడే మాకు అర్థమైతంది • కాంగ్రెస్, బీజేపీని ఇంకా నమ్మి మోసపోం
- కరెంటిచ్చిన కేసీఆర్‌కే ఓటేస్తం • స్పష్టం చేసిన జిల్లా రైతులు

'కాంగ్రెస్, బీజేపీ రైతుల పాలిట శత్రువులు. మోటర్లకు మీటర్లు పెట్టి 24గంటల ఉచిత కరెంట్ లేకుండా చేయాలని కుట్ర చేస్తున్నయి. కాంగెస్ పాలిత రాష్ట్రాల్లో కూడా మీటర్లు పెడుతున్నారని కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ చేసిన వ్యాఖ్యలతో నిజమేదో.. అబద్ధమేదో తేలిపోయింది. సీఎం కేసీఆర్ ముందు నుంచి చెబితే ఏదో అనుకున్నం. ఇప్పుడు అర్థమైతున్నది. ఆ పార్టీ అసలు రంగు బయటపడింది. ఇంకా నమ్మి మోసపోం. పొరపాటున కూడా ఓటు వేయం' అని జిల్లా రైతులు తేల్చి చెప్పారు. మీటర్లు పెట్టనందుకు రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా నష్టం చేసిన బీజేపీకి ఓట్లడిగే అర్హత లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అచ్చేది లేదు.. సచ్చేది లేదు గానీ, మాయమాటలతో ఆగం చేస్తున్నదని, నమ్మి ఓటేస్తే మన రాష్ట్రంలో కూడా మీటర్లు పెడుతుందని మండిపడ్డారు. అన్నదాతను ముంచే ఆ పార్టీలు మనకెందుకని ప్రశ్నించారు. రైతులకు అండగా నిలుస్తూ.. 24గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న కేసీఆర్‌కే ఓటేస్తమని ముక్తకంఠంతో చెబుతున్నారు.

- కరీంనగర్, నవంబర్ 22
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

### రేవంత్ రెడ్డి.. మా జోలికి రాకు

కరెంట్‌పై రేవంత్‌రెడ్డి ఇష్టారాజ్యంగా మాట్లాడుతండు. మూడు గంటలే ఇస్తామని ఓసారి అన్నడు. ఇప్పుడేమో 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని అంటున్నడు. ఆ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు కానీ, ఎందుకీ పూటకుళ్ల మాటలు..? మూడు గంటల కరెంట్‌తో ఏం చేయమంటవు. కూరగాయలు పెట్టుకోమంటవా..? వరేసుకోమంట వా..? ఏది పండుతది చెప్పు. ఇంకా 10హెచ్‌పీ మోటర్ వాడే రైతు ఉన్నడా..? అది ఎవుసానికి ఎందుకు పనికివత్తది. ఆ మోటర్‌కు మన ట్రాన్స్‌ఫార్మర్లు పని చేస్తయా..? మీ పార్టీ పాలనలో మేం పడ్డ కష్టాలు చాలు. మడిపారకముందే కరెంట్ బంద్ అయి తుండే. పటాకుల్లా ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోతుండే. మోటర్లు కాలిపోతుండే. పొలం ఎండిపోతుండె. ఇవన్నీ వద్దు. మీతో మాకు పడది. మీరొస్తే రాష్ట్రం అంధకారమే కాదు మోటర్లకు మీటర్లు కూడా వస్తయి. దేశంలో మీరు అధికారంల ఉన్న రాష్ట్రాలల్ల పెట్టిన్రు. ఇక్కడా పెడుతరు. రేవంత్ రెడ్డి నీకొకటే చెబుతున్నా. మా జోలికిరావద్దు. మాకు ఇప్పుడే బాగుంది. రైతుపక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆ ర్‌తోనే సాగు పండుగైంది. మేమంతా సారుకే ఓటేస్తం. మీకు వచ్చే నాలుగు ఓట్ల కోసం మమ్ముల ఆగంచేయకండి.

- దావ పెద్ద భూమయ్య,
రాఘవపేట(మల్లాపూర్)

..వివరాలు 12లో

# దొంగ హామీలు.. ఝూటా మాటలు



జగిత్యాల మండలం : చల్‌గల్‌లో ప్రచార వాహనంపై గులాబీ కండువా ఊపుతూ నృత్యం చేస్తున్న జగిత్యాల అభ్యర్థి డాక్టర్ ఎం సంజయ్

- కాంగ్రెస్ నమ్మితే నిండా మునుగుడే
- పేదలకు రూపాయి సాయం చేయనోళ్లు తులం బంగారం ఇస్తరా..?
- వాళ్లు ఏది ఇయ్యరు.. ఏం చేయరు
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- మరోసారి ఆశీర్వదించండి..
- జగిత్యాల అభ్యర్థి డాక్టర్ ఎం సంజయ్‌కుమార్
- జగిత్యాల మండలంలోని కార్నర్ మీటింగ్‌లు

..వివరాలు 12లో

# ధరణి పోతే ఎన్కటి గోసే



- రికార్డులు తారుమారైతయ్.. తగాదాలు మొదలైతయ్
- పైసా లేకుంటే పనికాదు.. నెలలు తిరిగినా కథ ఒడవదు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న కర్షకలోకం
- కాంగ్రెస్‌ను నమ్మి పాత రోజులు తెచ్చుకోవద్దని సూచన

..మధ్యపేజీలో

'కాంగ్రెస్‌ను నమ్మితే ధరణి రద్దయితది. ధరణిపోతే ఎన్కటిలెక్క గోస పడుతం. డిజిటల్ రికార్డులు మాయమై రాత పుస్తకాలు వస్తయి. మళ్ల పటేల్, పట్వారీ వ్యవస్థ వస్తది. పైసా లేకుండా పనికాదు. ఎవరు లంచమిస్తే వారి పేరు మీద భూములు పట్టాలైతయ్. రాత్రికి రాత్రే రికార్డులు మారుతయ్. కౌలుదారు భూ యజమానికి కొట్లాటలు మొదలైతయ్. పైరవీకారులు పుట్టుకొస్తరు. పొలం పనులు వదిలి పెట్టి ఆఫీసులు, దళారుల చుట్టూ తిరగడానికే సరిపోతది. పదేండ్లు వెనక్కి వెళ్తం.' అని కర్షకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అచ్చేది లేదు.. సచ్చేదు లేదు గానీ, పూటకోమాట చెబుతూ పరేషాన్ చేస్తున్నదని మండిపడుతున్నారు. ధరణిని రద్దు చేస్తామన్న ఆ పార్టీని బంగాళాఖాతంలో వేస్తామని హెచ్చరిస్తున్నారు. భూములకు రక్షణ కల్పించి, ఇబ్బందులు లేకుండా చేసిన సీఎం కేసీఆర్‌ను మరోసారి గెలిపించుకుంటామని స్పష్టం చేస్తున్నారు.

- కరీంనగర్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

### కాంగ్రెస్‌కు తలా తోక తెలువది

కాంగ్రెస్ ధరణిని తీసి బంగాళా ఖాతం ఏస్త దట. ఎందుకు మళ్లీ రైతుల మధ్య తాకులాటలు పెట్టడా నికా..? పట్వారీ వ్యవస్థ తెస్తరా..? అదే జరిగితే మళ్లీ దళారుల రాజ్యం అయితది. ఊళ్లల్ల రోజూ పంచాయితీలు అయితయి. భూము లకు భద్రత ఉండదు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కోసం అరిగోసపడాలి. ఏండ్లకు ఏండ్లు ఆఫీసుల చుట్టూ తిరగాలి. ఈ కాగితం కావాలె.. ఆ పేపర్ తీసుకురాపో అంటూ తింపుకుంటరు. భూము లకు భద్రత ఉంటదా..? అస్సలే ఉండదు. కౌలు చట్టం తెస్తమంటున్నరు. భూమి ఉన్న రైతులు ఇతర రైతులకు కౌలుకు ఇస్తే వారికి ఒప్పందం రాసి ఇవ్వాల్సి ఉంటుంది. అలా రాసి ఇవ్వడం వల్ల లేనిపోని సమస్యలు వస్తయి. ఇది రైతులందరూ గమనించాలె. ఇవన్నీ బాధలు మనకు అవ సరమా..? కాంగ్రెస్‌కు తలా, తోక తెలువదు. ఆ పార్టీ వచ్చేది లేదు. సచ్చేది లేదు. భూములకు రక్షణ కల్పించిన బీఆర్ఎస్‌నే గెలి పించుకోవాలి.

- జాయ దేవయ్య, రైతు, బండలింగాపూర్
(మెట్‌పల్లి)

## కాంగ్రెస్, బీజేపీతో ప్రమాదం



ఇబ్రహీంపట్నం: మోరపెల్లిలో మాట్లాడుతున్న కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- రాష్ట్రం అధోగతి పాలవుతుది
- వాళ్లవన్నీ మోసపూరిత మాటలే • ఏండ్లకొద్ది రాష్ట్రాన్ని, దేశాన్ని పాలించి చేసిందేమీలేదు
- కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- ఇబ్రహీంపట్నంలో ప్రచారం